జర్నలిస్ట్ వార్త

ఆదివారం 7 సెప్టెంబర్ 2025

# రైతులకు సరిపడా యూరియా అందిస్తాం...

**-ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు.**

**-ఇప్పటివరకు 1350 మెట్రిక్ టన్నుల యూరియా రైతులవద్దకు చేరింది**

**-వ్యవసాయ అధికారి విజయ్ కుమార్**

పాత, కొత్త ధరలు..రూ.ల్లో (50కిలో బస్తా)

| ఎరువు రకం | పాత ధర | కొత్త ధర |
|---|---|---|
| పొటాష్ | 1,535 | 1,800 |
| 20-20-013(ప్యాక్ట్) | 1,300 | 1,425 |
| 20-20-013(గ్రోమోర్) | 1,300 | 1,350 |
| 20-20-013(పీపీఎల్) | 1,300 | 1,400 |
| 10-26-26 | 1,470 | 1,800 |
| 12-32-16(ఇఫ్కో) | 1,470 | 1,720 |
| 16-16-16 | 1450 | 1,600 |
| 15-15-15-0-9 | 1,450 | 1,600 |
| 16-20-0-13 | 1,250 | 1,300 |
| 28-28-0 | 1,700 | 1,700 |
| 24-24-0(మహాధన్) | 1,700 | 1,800 |
| 20-20-013(మహాధన్) | 1,350 | 1,450 |
| 14-35-14(గ్రోమోర్) | 1,700 | 1,800 |
| డీఏపీ | 1,350 | 1,350 |
| సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ | 580 | 640 |
| యూరియా(45కిలోలు) | 266 50 | 266.50 |




ఉప్పరపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఫర్టిలైజర్ వద్ద యూరియా అమ్మకాలు చేస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేసి రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి, సొసైటీ సి ఈ ఓ వేంకన్నా



ల్యాబార్తి గ్రామంలోని గణపతి ఫర్టిలైజర్ వద్ద పరిశీలిస్తున్న ఏ ఓ విజయ్



ఇల్లంద గ్రామాల్లో ఫేట్టిలేజ్ వద్ద రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి విజయ్ కుమార్

**వర్ధన్నపేట/సెప్టెంబర్6(జర్నలిస్ట్ వార్త):** వర్షాకాలం పంటకు సరిపడా యూరియాను రైతులకు సకాలంలో అందించడం జరుగుతుందని వర్ధన్నపేట వ్యవసాయాధికారి విజయ్ కుమార్ అన్నారు. శనివారం వారు ఆయా గ్రామాల్లో ఉన్న సొసైటీ ప్రైవేటు ఫర్టిలైజర్ లను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పరపల్లి గ్రామంలో ఉన్న సొసైటీ ద్వారా 20 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందన్నారు. ఇల్లంద గ్రామంలోని రెండు ప్రైవేట్ ఫర్టిలైజర్ ద్వారా మరో 20 మెట్రిక్ టన్నుల యూరియా ల్యాబార్తిగ్రామంలోని ప్రైవేట్ ఫర్టిలైజర్ ద్వారా 10 మెట్రిక్ టన్నుల యూరియా మొత్తం 50 మెట్రిక్ టన్నుల యూరియా పంపకం చేయడం జరిగిందని వివరించారు. క్లస్టర్ల వారిగా యూరియా పంపకాలు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. కట్రియ్యాల, నల్లబెల్లి గ్రామ క్లస్టర్ ద్వారా 400 మెట్రిక్ టన్నులు.ఇల్లంద, ల్యాబార్తి గ్రామ క్లస్టర్ ద్వారా 400 మెట్రిక్ టన్నులు...వర్ధన్నపేట, దమన్నపేట గ్రామ క్లస్టర్ ద్వారా 500 మెట్రిక్ టన్నులు యూరియాను మొత్తం 1300 మెట్రిక్ టన్నుల యూరియా శనివారం రైతులకు అందించిన యూరియాతో కలిపి ఇప్పటివరకు 1350 మెట్రిక్ టన్నుల యూరియా

రైతుల అందించినట్లు వివరించారు.

సొసైటీల ద్వారా పంపకం చేసిన యూరియా 600 మెట్రిక్ టన్నుల యూరియా ప్రైవేటు ఫర్టిలైజర్ల ద్వారా పంపకం చేసిన యూరియా 700 మెట్టల యూరియా రైతులకు అందించినట్లు వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. వర్షాకాలం కల్లా వర్ధన్నపేట మండలం రైతులకు అందాల్సిన మొత్తం ఏరియా 2200 మెట్రిక్ టన్నుల యూరియా అందులో నుండి 1350 మెట్రిక్ టన్నుల యూరియా రైతుల వద్దకు చేరిందన్నారు. ఈ మాసం చివరి కల్లా 850 మెట్రిక్ టన్నుల యూరియాను రైతుల వద్దకు చేరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

నేడు ఆదివారం నల్లబెల్లి సొసైటీ ద్వారా 20 టన్నుల యూరియా పంపకం చేయనున్నట్లు తెలిపారు. క్లస్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏ ఈ ఓల ఆధ్వర్యంలో టోకెన్ పంపకాలు ఇస్తూ యూరియా బస్తాలు రైతులు వద్దకు చేరుస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్వహించిన నిబంధన మేరకే యూరియా అమ్మకాలు జరుగుతున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు చేసిన ప్రతి ఒక్కరి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు.

## తల్లాడ లయన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం






**తల్లాడ/సెప్టెంబర్6(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం బాల భారతి విద్యాలయం నందు ఎంఈఓ ఎన్ దామోదర్ కి, కోటగిరి ప్రవీణ్ కి, ఉంగరాల వెంకటేశ్వరరావు కి, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకోవడం ఈ సందర్భంగా మా తల్లాడ మండలంలో గల ఎంఈఓ ఎం దామోదర్ ప్రసాద్ ని, బాల భారతి కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ ని ఉంగరాల వెంకటేశ్వరావు మిగిలిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను డాక్టర్స్ గా ఇంజనీర్స్ గా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు మాత్రమే ఈ సందర్భంగా వారికి ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు ఉపాధ్యాయులు గుర్తించి ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మాకు శుభాకాంక్షలు తెలియజేసి మమ్ములను శాలువాలతో సన్మానించినందుకు నాకు ఆనందంగా ఉంది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డిసీ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, సభ్యులు శీలం వెంకటరెడ్డి, కటికి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ పంచాయతీల వారీగా రైతులను గుర్తించి యూరియా పంపిణి

**-మండల వ్యవసాయ అధికారి రాంజీ**



**బయ్యారం/ సెప్టెంబర్ 6( జర్నలిస్ట్ వార్త):** మండలంలో సాగు రైతులకు పట్టా పుస్తకం కలిగిన రైతులు తమ పట్టా పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి ఇచ్చి పేరు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు.శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి,ఆర్ఐ,ఎమ్ఆర్ఓ,ఏఈఓలు,పంచాయతీ సెక్రెటరీలకు యూరియా పంపిణీపై మిటింగ్ ఏర్పాటు చేసి యూరియా పంపిణిపై చర్చించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అధికారుల సమన్వయంతో రైతులకు యూరియా పంపిణీ చెయ్యడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రాంజీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కౌలు రైతులు, పట్టా పాస్ పుస్తకం లేని రైతులు సంబంధిత రెవిన్యూ అధికారుల, మండల వ్యవసాయ విస్తరణ అధికారితో ధ్రువీకరణ పత్రం తీసుకొన్న సాగు రైతులకు యూరియా అందించడం జరుగుతుందని,మండలంలో రైతులు గమనించాలని అధికారులు కోరుతున్నారు.మండలంలో రైతులకు యూరియా ఏ గ్రామ,రెవిన్యూ,సొసైటీ పరిధిలో ఉన్న,వారికి గ్రామ,రెవిన్యూ పరిధిలోనే యూరియా ఆ ప్రాంతంలోనే పంపిణీ జరుగుతుందని,ఒక ప్రాంతంలో ఉన్నవారికి,మరో ప్రాంతంలో యూరియా అందుబాటులో ఉండదని,ఏ గ్రామం వారికీ ఆ గ్రామంలోనే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ సెక్రటరీలు,రెవిన్యూ అధికారులు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగిన రైతులు...



**సెప్టెంబర్6 (జర్నలిస్ట్ వార్త) :** అనంతగిరి ప్రాథమిక సహకార సంఘం నందు గందరగోళం నెలకొంది. యురియా బస్తాల కోసం రైతులు తెల్లవారుజామునుండే క్యూ లైన్ లో నిలబడ్డారు. నిలబడే క్రమంలో ఒకరు ముందు ఒకరు వెనుక అనే వివాదంతో రైతులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సొసైటీ వద్దకు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. యురియా కష్టాలు తప్పడం లేదని అధికారులు కూడా ఎవరూ పట్టించుకోవటం లేదంటూ రైతులు ఆరోపిస్తున్నారు.సొసైటీ పరిధిలో చాలా గ్రామాలు రైతులు ఉంటే కేవలం 270 బస్తాలు మాత్రమే ఉన్నట్లు తెలిసి రైతులు ఘర్షణ పడుతున్నారు. రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరత పర్యవసానాలు తీవ్రరూపం దాలుస్తున్నాయి పంటలకు తీవ్ర నష్టం తప్పదన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతున్నది. యూరియా కొరత వల్ల పంటలపై తీవ్ర ప్రభావం ఉంటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పంటల ఎదుగుదల నుంచి దిగుబడి వరకు అన్నిటిపై ప్రభావం ఉంటుందని వివరిస్తున్నారు. శాస్త్రవేత్తల హెచ్చరికలకు అనుగుణంగానే సకలంలో యూరియా అందకపోవడంతో పంటలు ఎర్రబారుతున్నాయని రైతన్నలు ఆరోపించారు అందుకే సకలములో యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

## సోషల్ మీడియా లో రెచ్చగొట్టే పోస్టు పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు




**కల్లూరు/సెప్టెంబర్6(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధి వెన్నవల్లి గ్రామంలో వినాయక నిమజ్జనాలు సందర్భంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్ట్ పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించినందుకు మత్తి గోపాలరావు తండ్రి సుబ్బారావు పై కేసు నమోదు చేసిన కల్లూరు ఎస్సై డి హరిత. సత్ప్రవర్తన కొరకు మండల ఎగ్జిక్యూటివ్ మ్యాజిస్ట్రేట్, తహసీల్దార్ ముందు హాజరు పరచడంజరిగింది.పండుగలు సందర్భంగా కల్లూరు మండలంలో అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,దురుద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో కానీ, ఇతర సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరితంగా, రెచ్చగొట్టే పోస్ట్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై హెచ్చరించారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు పొన్నం కృష్ణయ్య దంపతులు



**తల్లాడ/సెప్టెంబర్6(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, పద్మావతి దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి సతీసమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని ఏడుకొండల స్వామిని వేడుకున్నట్లు కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా వారితో పాటు రియల్ ఎస్టేట్ యజమానులు బోనాసి శ్రీనివాసరావు, షేక్ మైముద్ పాషా, శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**కల్లూరు/సెప్టెంబర్6(జర్నలిస్ట్ వార్త):** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆదేనుసారం జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, ఆర్యవైశ్య సభ్యులు ఆయా మండలాల్లో ఆర్యవైశ్య ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా శనివారం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విశ్రాంత ఉపాధ్యాయులు సముద్రాల పుల్లారావు, దార రామారావులను జిల్లా మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ,ఆర్యవైశ్య మహిళలు శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఆర్యవైశ్య ఉపాధ్యాయులను సన్మానించినందుకు సంతోషంగా ఉందని,పిలుపు ఇచ్చిన వెంటనే స్పందించిన ఆర్యవైశ్య మండల అధ్యక్షులు వారి పరిధిలో గల ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ఆర్యవైశ్య సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 6(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తండా గ్రామానికి చెందిన హలవత్ నే జి అనారోగ్యంతో హన్మకొండ సంకీర్తన హాస్పిటల్, జయరాం తండా తండా గ్రామ పంచాయితీ పరిధి లోని రావుల తండా కు చెందిన నేతా వత్ మోహన్ అనారోగ్యంతో హన్మకొండ లోని ఆదిత్య హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా శనివారం బాధితులకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో లేతాకుల మధుకర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు హలవత్ రమేష్,మాజీ ఉప సర్పంచ్ మునావత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

